## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**తాడేపల్లి రూరల్:** మంగళగిరి పట్టణ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ డీఈ అక్కల సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ మంగళగిరి ఎస్ఎస్–2 విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని టౌన్–4 ఫీడర్ ట్రీ కటింగ్ మరియు మరమ్మతుల నిమిత్తం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బంగ్లా ఏరియా, కొత్తపేట, భవాని హాస్పిటల్ ప్రాంతం, ఎయిమ్స్ రోడ్ ఏరియాలలోను, అదే విధంగా 33/11 కేవీ ఏపీ టిడ్కో విద్యుత్ ఉపకేంద్రానికి నూతన 33 కేవీ లైన్ ఏబీ స్విచ్ ఏర్పాటు చేసే నిమిత్తం మంగళగిరి మున్సిపాలిటీ పరిధిలోని నిడమర్రు దక్షిణ భాగం, ఆర్ఆర్ టవర్స్ వైపు నుంచి వెంకటేశ్వర థియేటర్ మరియు గోపాలకృష్ణ థియేటర్ వెనుకవైపు, టిప్పర్ల బజార్, మార్కండేయ కాలనీ, ఆటోనగర్, గ్రామ సంపద వరకు, రాజీవ్ గృహకల్ప, టిడ్కో గృహ సముదాయాల్లో ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. విద్యుత్ వినియోగదారులకు సహకరించాలని కోరారు.

### బీజేపీ మంగళగిరి పట్టణ అధ్యక్షుడి రాజీనామా

**తాడేపల్లిరూరల్:** బీజేపీ మంగళగిరి పట్టణ అధ్యక్షుడు ఆకురాతి నాగేంద్రం అధ్యక్ష పదవికి, క్రియాశీలక సభ్యత్వానికి ఆదివారం రాజీనామా చేశారు. ఆయన మాట్లాడుతు వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామాను ఆమోదించాలని కోరుతూ గుంటూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్‌కు లేఖను పంపినట్లు నాగేంద్రం తెలిపారు.

### పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**తాడేపల్లిరూరల్:** మంగళగిరి నియోజకవర్గంలో అనేక సంవత్సరాల నుంచి ఇళ్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఎం నాయకులు ఆదివారం ఎంటీఎంసీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మద్దతు తెలిపారు.

### పెనుమాకలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**తాడేపల్లిరూరల్:** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెనుమాకలో ఆదివారం సాయంత్రం లూథరన్ చర్చి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ ప్రశాంత్ రాజు, సంఘ పెద్దలు పుష్పరాజు, సీతారామయ్య, ప్రసాద్, నాగరాజు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. స్వరూప్ అండ్ యూత్ మరియు సండే స్కూల్ పిల్లలు నిర్వహించిన నృత్యాలు అందరినీ ఆకర్షించాయి.

### ఉత్తమ విద్య ద్వారానే బంగారు భవిష్యత్



**ఫిరంగిపురం:** ఉత్తమ విద్యనభ్యసించడం ద్వారానే బంగారు భవిష్యత్ ఉంటుందని మచిలీపట్నం పోర్టు మేనేజింగ్ డైరెక్టర్ ఎం.దయాసాగర్ అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్‌పాల్స్ హైస్కూల్ 1989 పదో తరగతి బ్యాచ్ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా దయాసాగర్ హాజరై మాట్లాడుతూ సమాజ దశదిశను మార్చేది, ఉత్తమ విద్యావంతులుగా మారేందుకు సహకరించేది గురువులేనని చెప్పారు. విద్య నేర్పిన గురువులు రత్తయ్య, సాంబశివరావు, నరసింహమూర్తి, ఎం.దాసు, ప్రసాదరావులను సన్మానించారు. అనంతరం మేకతోటి దయాసాగర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

### చిత్రలేఖనం పోటీలకు స్పందన



**పాత గుంటూరు:** సంపత్ నగర్ శ్రీ రామనామ క్షేత్రంలో ఈ నెల 28 నుంచి 97వ శ్రీ రామకోటి మహోత్సవాల్ని పురస్కరించుకుని ఆదివారం చిన్నారులకు శతక కంఠస్థం, చిత్రలేఖనం, భక్తి పాటల పోటీలు నిర్వహించారు. బాలబాలికలకు దాశరథి శతకం కంఠస్థ పోటీలు, భక్తి గీతం, శ్రీరాముని చిత్రం వేసే పోటీల్ని నిర్వహించారు. విజేతలకు 29వ తేదీ బహుమతి ప్రదానం ఉంటుందని శ్రీ రామనామక్షేత్రం ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, మస్తాన్‌రావు దంపతులు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ట్రిపుల్ ఎక్స్ అధినేత మాణిక్యవేల్, పాలక మండలి సభ్యులు కె.వి.సుబ్బారావు, పబ్బిశెట్టి రామకృష్ణ, డాక్టర్ బి. రాఘవరావు, బి. వరలక్ష్మి, బసవరాజు, జయశంకర్, బండి రామకృష్ణ పాల్గొన్నారు.

# ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత



సుభాష్ పత్రి సంస్మరణ సభలో పాల్గొన్న ప్రముఖులు

**సీఐడీ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ సరిత**

**తాడేపల్లిరూరల్:** ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత సాధించవచ్చునని సీఐడీ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ కేవీపీ సరిత అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని మానస సరోవర ధ్యాన ఆశ్రమంలో విశ్వభారతి కూచిపూడి ఆర్ట్ అకాడమి వ్యవస్థాపకుడు నాట్య కళాశిఖామణి బిరుదాకింతులు మట్టుపల్లి కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో పిరమిడ్ సొసైటీ ఫర్ స్పిరిట్యువల్ అధినేత సుభాష్ పత్రి సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. సరిత మాట్లాడుతూ ప్రజల్లో పెరుగుతున్న అసహనం వలన సమాజంలో తలెత్తే పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రముఖ వయోలిన్ విద్వాంసులు అన్నవరపు రామస్వామి మాట్లాడుతూ సంతృప్తికరమైన జీవితానికి అలవాటు పడాలని, అనవసర తాపత్రయాలకు పోకుండా ప్రశాంతంగా జీవించాలని అన్నారు. నాగార్జున యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డీన్ డాక్టర్ జి.అనిత మాట్లాడుతూ సంగీతం, డ్యాన్స్, అభినయం తదితర కళలను అందించేందుకు కేవలం ఆరు నెలల్లో ప్రయత్నం చేసి సాధించానని తెలిపారు. అనంతరం వయోలిన్ విద్వాంసులు అన్నవరపు రామస్వామి, ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు.

## అమరయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**తాడేపల్లిరూరల్:** మంగళగిరి పట్టణ పరిధిలో ఎంటీఎంసీ హైస్కూల్‌లో అమరయ్య సేవా ట్రస్ట్ సహకారంతో విజయవాడ టాప్ స్టార్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత పూర్తి స్థాయి గుండె జబ్బుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా ట్రీట్‌మెంట్‌కు 25 లక్షల రూపాయల వరకు పెంచారని అన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఎత్తు, బరువు, పల్స్, టెంపరేచర్, బీపీ, షుగర్, ఈసీజీ, ఎకోతో పాటు గుండెకు సంబంధించిన అన్ని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సంజయ్ రోగలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నాగ తిరుమలరావు, విజయవాడ దుర్గగుడి ప్రత్యేక ఆహ్వాన కమిటీ సభ్యులు జక్కిరెడ్డి ప్రభాకరరెడ్డి, స్వర్ణం పుల్లారావు, జొన్నాదుల శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలి నాగేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు బోడా సామ్రాజ్యం, జొన్నాదుల సత్యవతి, నగేష్ పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్న వైద్యులు

## గ్రామాభివృద్ధికి సహకరించాలి

**ఫిరంగిపురం:** ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి సహకరించాలని బాల ఏసుదేవాలయ విచారణ గురువులు పి.బాలస్వామి అన్నారు. మండల కేంద్రంలోని రక్షిత తాగునీటి పథకం ఫిల్టర్ యూనిట్లు మరమ్మతులు నిమిత్తం గ్రామానికి చెందిన రామిశెట్టి శిల్ప(జర్మన్) రూ.15 లక్షలు నిధులు కేటాయించారు. ఈసందర్భంగా ఆదివారం రక్షిత తాగునీటి పథకం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ గ్రామానికి చెందిన శిల్ప జర్మనీ దేశంలో ఉద్యోగం చేస్తూ అక్కడివారి సహకారంతో తాగునీటి ఫిల్టర్ మరమ్మతుల కోసం కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్స్ అయిన తామస్ ముల్లర్, జోహన్స్ కోపిన్‌సర్, డాక్టర్ జార్గలేట్ లు నిధులు కేటాయించడం సంతోషించదగిన విషయమని చెప్పారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, కె.చిన్నప్పరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, జి. చంద్రం, పి.,జేమ్స్‌ఇన్నయ్య, మేడాబాబు, వై. రమాదేవి, మెల్కియా, రామిశెట్టి జోజప్ప, కె.రామారావు, బాబురావు,పి.జోసఫ్, లక్ష్మయ్య, బ్రహ్మయ్య,బాపూజీరెడ్డి, సలీం, రామమోహన్‌రెడ్డి, పి.చిన్న, చిన్నయ్య, యల్లారెడ్డి, వీరయ్య, బాలజోజి. ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

### ఏపీ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నరసింహారావు



**తాడికొండ:** ఏపీ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తాడికొండకు చెందిన తోకల నరసింహారావు నియమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించిన ఏపీ ఎరుకల సంఘం అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాస చక్రవర్తికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలో ఎరుకల హక్కుల పరిరక్షణకు తనవంతు కృషిచేసి సంఘాన్ని, కులాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ప్రస్తుతం వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

## విజయకీలాద్రిపై ధనుర్మాస మహోత్సవాలు ప్రారంభం

**తాడేపల్లిరూరల్:** ఎంటీఎంసీ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై ధనుర్మాస మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభించారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటచార్యులు మాట్లాడుతూ విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై ధనుర్మాస మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా ఆదివారం శ్రీ గోదా అమ్మవారికి అష్టోత్తర శత నామార్చన, సారె సమర్పణ, నిర్వహించామని తెలిపారు. ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా ఇంటింటికి ధనుర్మాసం కార్యక్రమం చేపట్టామని, విజయకీలాద్రిపై అర్చక బృందం, శ్రీ గోదాదేవి అమ్మవారిని భగవత్ భక్తుల ఇంటికి తీసుకు వెళ్లి వారి ఇంటివద్దనే ధనుర్మాస వ్రత మహోత్సవాన్ని జరిపిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదాదేవిని దర్శించుకుని, ఆమె అనుగ్రహాన్ని పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించారని చెప్పారు.



గోదాదేవి అమ్మ వారి విగ్రహాన్ని ఇంటింటికి తీసుకెళ్తున్న అర్చకులు

## సాయి బాబా మందిరంలో మాజీ మంత్రి సుచరిత పూజలు

**తాడికొండ:** స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన మాజీ మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, మచిలీపట్నం పోర్టు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాడికొండ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి నియోజకవర్గ కేంద్రానికి విచ్చేసిన ఆమె ఆలయంలో పండితుల ఆశీర్వచనాలు స్వీకరించిన అనంతరం దంపతులను పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఆమె వెంట జెడ్పీటీసీ సభ్యురాలు గుడిమెట్ల జ్యోతి, యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి చలివేంద్రం సురేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్ జుబేర్, మాజీ సర్పంచి తుమ్మల రామస్వామిరెడ్డి, వివిధ విభాగాల నాయకులు తోకల నరసింహారావు, దాసరి రాజు, రాఘవరెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న సుచరిత, దయాసాగర్ దంపతులు

**అడ్డరోడ్డులో అయ్యప్ప పడిపూజా..**

తాడికొండ అడ్డరోడ్డులో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా మహోత్సవంలో మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత, దయాసాగర్ దంపతులు పాల్గొన్నారు. అవధానం ఉమా మహేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. ధర్మశాస్త అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భజనా కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు కె.వెంకట్, ఏ దేవేంద్ర రెడ్డి, వి.పోలారెడ్డి, శ్రీకాంత్, గోపీ స్వాములు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో మహిళ పాత్ర ప్రధానం

**నారీ శక్తి సమ్మేళనంలో జీఎస్టీ జాయింట్ కమిషనర్ నాగజ్యోతి**

**గుంటూరు మెడికల్/ గుంటూరు రూరల్:** దేశవ్యాప్తంగా మహిళ సమన్వయ్ ఢిల్లీ సంస్థ ఆధ్వర్యంలో 400 ప్రదేశాల్లో ఆదివారం నారీ శక్తి సమ్మేళనం నిర్వహించారు. అందులో భాగంగా గుంటూరు లాల్‌పురం రోడ్డులోని ఏఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన నారీ శక్తి సమ్మేళనం కార్యక్రమానికి జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ నాగజ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతీయ మహిళల్లో ఉన్న సుగుణాలు సమాజాభివృద్ధికి, దేశ అభివృద్ధికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో వివరించారు. నారీ శక్తి స్టేట్ కో–ఆర్డినేటర్ సాధినేని యామిని శర్మ మాట్లాడుతూ మహిళా సమాజ నిర్మాణం కోసం, పర్యావరణ పరిరక్షణ, దేవాలయాల పునరుద్ధరణ, సంస్కారవంతంగా పిల్లలని పెంచడం తదితర విషయాలపై మాట్లాడారు. ప్రతి మహిళా సమాజానికి కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ రోడ్డు సెఫ్టీ ఆవశ్యకత, సమాజంలో మహిళల పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో సెంట్రల్ ట్యాక్స్ సీనియర్ అకౌంట్ ఆఫీసర్ కల్పన, న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ, నారీ శక్తి కన్వీనర్ విజయలక్ష్మి, సహ కన్వీనర్ గీత, సామాజిక కార్యకర్త ముదిగొండ సుష్మ, ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కృష్ణప్రశాంతి, ప్రముఖ న్యాయవాది విజయభారతి, స్వాగత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జీఎస్టీ జాయింట్ కమిషనర్ నాగజ్యోతి



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

# వైఎస్సార్ బీమాతో పేదలకు ధీమా

- 30 రోజుల్లో నామినీ బ్యాంకు ఖాతాల్లో సొమ్ము
- గుంటూరు జిల్లాలో నెలలో రూ.1.55 కోట్ల చెల్లింపు


**నెహ్రూనగర్:** వైఎస్సార్ బీమా పథకాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తోంది. ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు ఆసరాగా నిలుస్తోంది. బాధితులకు సకాలంలో సొమ్ము అందిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో చెల్లింపు చేస్తున్నారు. పేద ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

**బాధితులకు 30 రోజుల్లో..**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వైఎస్సార్ బీమాలో నమోదైయిన 18 ఏళ్ల నుంచి 70 ఏళ్లలోపు వారు ప్రమాదవశాత్త మరణించినట్లయితే ఆ పాలసీ దారుడికి సంబంధించిన వివరాలు గ్రామ/వార్డు సచివాలయంలో క్లైయిమ్ రిజిస్ట్రేషన్ చేసి వారికి మట్టి ఖర్చుల నిమిత్తం తక్షణమే రూ.10 వేలు చెల్లిస్తున్నారు. అనంతరం 12 రోజుల్లో పోలీస్ డ్యాక్యుమెంట్స్ నుంచి క్లైయిమ్ డ్యాకుమెంట్స్‌ను ఇన్సూరెన్ కంపెనీకి అప్లోడ్ చేసిన కొద్ది రోజుల్లోనే బీమా క్లైయిమ్ అవుతుంది. 2023–24 సంవత్సరానికి ప్రమాదవశాత్తు మరణించిన వారు 50 మంది క్లైయిమ్స్ కోసం దరఖాస్తు చేసుకోగా వీటిలో 48 క్లైయిమ్స్ అప్లోడ్ చేయగా 31 మందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.1.55 కోట్లు 30 రోజుల్లో నామినీ బ్యాంకు ఖాతాల్లో బీమా సొమ్ము జమ అయ్యాయి.



‘ఈ ఫొటోలో కనిపిస్తున్న ఆమె కఠారి నిర్మల. ఈమెది లాం శివారు తాటిరెడ్డిపాలెం. భర్త అశోక్ సెంట్రింగ్ పని చేసేవాడు. పనికి వెళ్లి కాలు జారీ 4వ అంతస్తు నుంచి కిందపడి అక్కడిక్కడే మృతి చెందాడు. వైఎస్సార్ బీమా కోసం వలంటీర్ క్లైయిమ్ రిజిస్ట్రేషన్ చేశారు. తక్షణమే మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు చెల్లించారు. మిగిలిన బీమా సొమ్ము కోసం అవసరమైన పత్రాలను ఇన్సూరెన్స్ కంపెనీకి అప్లోడ్ చేయించారు. 30 రోజుల్లో ఈమె బ్యాంకు ఖాతాలో రూ.4.90 లక్షలు జమ అయ్యాయి.’ డబ్బులతో కొంత పొలం కొని పిల్లల పేరు మీద పెట్టుకున్నట్లు నిర్మల వివరించింది.




**క్లైయిమ్స్‌లో జాప్యం లేదు..**

ప్రమాదవశాత్తూ మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం చొరవతో వైఎస్సార్ బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నాం. చనిపోయిన తరువాత మట్టి ఖర్చులకు రూ.10 వేలు, అదే విధంగా 30 రోజుల్లో నేరుగా నామినీ బ్యాంకు ఖాతాలో రూ.4.90 లక్షలు జమ చేయిస్తున్నాం. ఎక్కడ కూడా ఈ ప్రక్రియలో ఆలస్యం జరగకుండా సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకుంటున్నాం.

–వై.హరిహరనాథ్, ప్రాజెక్ట్ డైరెక్టర్, డీఆర్‌డీఏ

## చరిత్రను విస్మరిస్తే జాతుల మనుగడ ప్రశ్నార్థకమే

**ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ 46వ ఎలక్ట్ ప్రెసిడెంట్ మాజేటి సోమశేఖరరావు**

**గుంటూరు ఎడ్యుకేషన్:** వర్తమాన, భావితరాలకు తమ గత చరిత్రల్ని అధ్యయనం చేసే అవకాశం పాలకులు కల్పించకపోతే ఆ జాతుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ 46వ ఎలెక్ట్ ప్రెసిడెంట్ మాజేటి సోమశేఖరరావు పేర్కొన్నారు. బ్రాడీపేటలోని శ్రీ మాజేటి గురవయ్య డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో ఆదివారం గుంటూరు జిల్లా చరిత్ర సంఘ 29వ వార్షికోత్సవ సభను నిర్వహించారు. చరిత్ర కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ముఖ్య వక్తగా పాల్గొన్న సోమశేఖరరావు మాట్లాడారు. గతంలోని దుర్మార్గాలు, మంచి చెడుల్ని తెలియజేస్తూ భవిష్యత్ తరాల్ని నాగరిక జీవన విధానానికి తీసుకు వెళ్లేది చరిత్ర మాత్రమేనని తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన గుంటూరు జిల్లా చరిత్ర సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్.శామ్యూల్ మాట్లాడుతూ ఇజ్రాయిల్, పాలస్తీనా వివాదం పరిష్కారానికి గతంలో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని అంతర్జాతీయ సమాజం ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేయడం ఒక్కటే మార్గమని తెలిపారు. అందుకు భారతదేశం చొరవ చూపాలని కోరారు. అనంతరం కేఎల్ వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ బుడ్డిగ జమీందార్ వ్యాసాల సంకలనం పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంతెన వెంకటరాజు స్మారకోపన్యాసాన్ని వై.సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన ‘విద్యా వ్యవస్థలో చరిత్ర– మార్పులు, వ్యాఖ్యానాలు’ అంశంపై చరిత్ర సమీక్షకులు కొప్పర్తి వెంకటరమణమూర్తి మాట్లాడారు. ‘భారత రాజ్యాంగం–లౌకికవాదం’ అంశంపై సయ్యద్ అమీర్ అధ్యక్షతన ఏఎన్‌యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.అంజిరెడ్డి ఉపన్యసించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి డాక్టర్ మంచాల బోసుబాబు, డాక్టర్ పోతురాజు శ్రీనివాసరావు, సి.ఎస్.ఆర్. ప్రసాద్, పలువురు చరిత్ర అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, చరిత్ర అభిమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమశేఖరరావు

## మహిళ మెడలో గొలుసు చోరీ

**గుంటూరు ఈస్ట్:** ఇద్దరు ఆగంతకులు మహిళ మెడలోని బంగారు గొలుసు తెంచుకుని పరారైన ఘటనపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేసారు. సిద్ధార్థనగర్ 3వ లైనుకు చెందిన బుర్రి జ్ఞానమ్మ షాపింగ్ చేసేందుకు డీమార్ట్‌కు వెళ్లింది. ఈ సమయంలో ఇద్దరు ఆగంతకులు ఆమె మెడలోని 24 గ్రాముల బంగారు గొలుసు తెంచకుని పరారయ్యారు.ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బీజేపీ అధికార ప్రతినిధిగా పాండురంగ విఠల్



**గుంటూరు మెడికల్:** బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా వి.పాండురంగ విఠల్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జిల్లా అధికార ప్రతినిధిగా తనను నియమించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జిల్లా అధ్యక్షుడు వనమ నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళతానని చెప్పారు.

## జస్టిస్ రోహిణి కమిటీ రిపోర్టు బహిర్గతం చేయాలి

**నెహ్రూనగర్:** దేశవ్యాప్తంగా బీసీల స్థితిగతులపై అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన జస్టిస్ రోహిణి కమిటీ రిపోర్టును బహిర్గతం చేయాలని బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రమణ డిమాండ్ చేశారు. అరండల్‌పేటలోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ కార్యాలయంలో ఆదివారం బీసీ చైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు దుర్గారావు అధ్యక్షతన బీసీ నేతల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ బీసీల అంశంలో అన్ని రాజకీయ పార్టీలు దాటవేత ధోరణి కనపరుస్తున్నారని తెలిపారు. చట్ట సభల్లో రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. సమావేశంలో సమితి నాయకులు శరబలింగం విజయలక్ష్మి, వేణు, బుజ్జమ్మ, ప్రేమ్ రాజ్, తాడికొండ నరసింహారావు, జూపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమణ

**గుంటూరు పార్లమెంట్ సీటు ఓబీసీలకు కేటాయించాలి**

గుంటూరు పార్లమెంటు సీటును ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని అఖిల భారత ఓబీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్‌యాదవ్ కోరారు. బ్రాడీపేటలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ వర్గాల్లోని 139 కులాల్లో 61 కులాలు గుంటూరు పార్లమెంట్ పరిధిలో మెజార్టీ ఓటర్లుగా ఉన్న నేపథ్యంలో వారికే పార్లమెంటు సీటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## అలరించిన చిన్నారుల జానపద నృత్యాలు


**పాత గుంటూరు:** బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం పద్మావతి కల్యాణ మండపం వేదికగా సంస్కారభారతి అధ్యక్షుడు ఇంద్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో భారత మాత పూజా దినోత్సవాల్లో భాగంగా ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో చిన్నారులు జానపద పోటీల్లో నృత్యాల్ని ప్రదర్శించి ఆహూతుల్ని అలరించారు. అనంతరం జూనియర్స్‌కు వ్యాసరచన పోటీలు, సీనియర్స్‌కు జీ–20 సదస్సుపై పోటీలు, మహాభారతంలోని అరణ్య వాసంపై అవగాహన పరీక్షలు జరిగాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు నిర్వాహకులు ప్రశంసా పత్రం అందించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు విద్యార్థులకు చక్కటి సందేశాల్ని అందించారు.



పోటీల్లో పాల్గొన్న చిన్నారులతో నిర్వాహకులు

## అవోపా ఆధ్వర్యంలో పేదలకు పెన్షన్లు, నిత్యావసరాల పంపిణీ

**గుంటూరు ఎడ్యుకేషన్:** అరండల్‌పేటలోని ఆర్య వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు పెన్షన్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ బిల్డర్ కొత్తమాసు ఏకానంద్ మాట్లాడుతూ పేదలకు అవోపా అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నరసరావుపేట అవోపా అధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవోపా ద్వారా ప్రతి నెలా 108 మందికి రూ.500 చొప్పున పెన్షన్, రూ.వెయ్యి విలువగల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడాన్ని ప్రశంసించారు. ప్రముఖ మందుల వ్యాపారి వేలూ రి నరసింహారావు మాట్లాడుతూ ప్రతీ నెలా ఉచితంగా మందులు అందజేస్తానని తెలిపారు. తొలుత ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ కోట సురేష్‌కుమార్ ‘వృద్ధాప్యం శాపం కాదు వరం’ అనే అంశంపై మాట్లాడారు. వృద్ధులకు సలహాల్ని అందించారు. అనంతరం డాక్టర్ రామలింగేశ్వరరావు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అవోపా నగర అధ్యక్షుడు కె.వి. బ్రహ్మం, కార్యదర్శి రాధాకృష్ణయ్య, కోశాధికారి మహంకాళి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పెన్షన్లు, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న అవోపా ప్రతినిధులు

## వృద్ధులు, దివ్యాంగులకు కిట్ల పంపిణీ

**నగరంపాలెం:** ఆదరణ కరువైన వయోవృద్ధు లు, దివ్యాంగుల్ని ఆదుకునేందుకు ప్రతి ఒక్క రూ ముందుకు రావాలని గిరిధారి మిత్ర మండలి అధ్యక్షుడు బవిరిశెట్టి శ్రీనివాసరావు కోరా రు. నెలవారి కార్యక్రమంలో భాగంగా కొత్తపే ట సోమువారివీధిలోని మండలి కార్యాలయంలో ఆదివారం వృద్ధులు, దివ్యాంగులకు ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగుల్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండలి కార్యదర్శి పలకలూరి శివరావు, కోశాధికారి దిండు రాజశేఖర్, సభ్యులు పబ్బిశెట్టి సంజీవరావు, గార్లపాటి రోశయ్య, కృష్ణచైతన్య పాల్గొన్నారు.

